క్లుప్తంగా

గెలుపే లక్ష్యంగా ముందుకు..

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న మంత్రి

రొంపిచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలకు అందుబాటులో నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని, రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకుపోవాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. మంగళవారం మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో పలువురు మంత్రిని తిరుపతిలో కలిశారు. ఎన్నికలు 70 రోజులలో ఉన్నాయంటూ మంత్రి వారికి పైవిధంగా మార్గదర్శనం చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో మోడల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హలీం అలీఖాన్, చిన్న నాగరాజ, కాలేషా, అల్లాబక్ష్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి మంత్రి, ఎంపీ విరాళం



గ్రామస్తులకు నగదు అందజేస్తున్న ఎంపీపీ

సోమల: మండలంలోని తమ్మినాయనిపల్లె పంచాయతీ పడమటి చెరుకువారిపల్లెలోని శ్రీ సీతా రామలక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పీవీ మిథున్ రెడ్డి రూ.50 వేల విరాళాన్ని అందజేసినట్టు ఎంపీపీ ఈశ్వరయ్య తెలిపారు. ఆ నగదును మంగళవారం గ్రామస్తులకు ఆయన అందజేశారు. మంత్రి, ఎంపీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి భూసర్వే

సదుం: సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ రీసర్వే చేస్తున్నట్టు సింగిల్‌విండో వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి అన్నారు. భూ రీసర్వేపై మండలంలోని అమ్మగారిపల్లె సచివాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఇళ్ల స్థలాలపై డ్రోన్‌తో సర్వే చేసి యజమానులకు ప్రాపర్టీ కార్డు అందజేయనున్నట్టు సచివాలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐశ్వర్య, వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి



మాట్లాడుతున్న ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి

గంగవరం: మండలాభివృద్ధితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. శాఖల వారీగా పురోగతిని సంబంధిత అధికారులు తొలుత నివేదించారు. తరువాత ప్రజాప్రతినిధులు పలు సమస్యలను ప్రస్తావించారు. అయా సమస్యలను అధికారులు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ పార్వతి, తహసీల్దార్ అమర్నాథ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రంకెలేసిన కోడెగిత్తలు



పరుగు పోటీల్లో దూసుకెళ్తున్న ఎద్దు

రామకుప్పం: మండలంలోని ముద్దనపల్లె మంగళవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి దేవర ఎద్దులను వీధుల్లో ఊరేగించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి తీసుకువచ్చిన ఎద్దులను పరుగులు తీయించారు. రంకెలేస్తూ పరుగులు తీస్తున్న వాటిని నిలువరించేందుకు యువకులు పోటీ పడ్డారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దులకు సంబంధించి వాటి యజమానులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

ఉచిత పశు వైద్య శిబిరానికి స్పందన

చౌడేపల్లె: ఆమినిగుంట పంచాయతీ నూనెముద్దనపల్లెలో మంగళవారం వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. గ్రామంలోని 125 పశువులకు పశువైద్యాధికారి పవన్‌కుమార్ వైద్య పరీక్షలు చేసి పిడుదుల నివారణకు బ్యూటాక్స్ మందులను పిచికారీ చేశారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు పరీక్షల అనంతరం మందులను పంపిణీ చేశారు. ముద్దచర్మ వ్యాధి, గాలికుంటు వ్యాధి నివారణకు వ్యాక్సిన్లు వేశారు. దాణా, మినరల్ మిక్చర్‌ను పాడి రైతులకు పంపిణీ చేశారు. సర్పంచ్ సావిత్రమ్మ, వాటర్‌షెడ్ చైర్మన్ సుబ్బరాజు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి అవకాశం ఇవ్వరూ!

- 35 ఏళ్లలో ఏరోజూ ఇంటింటికీ వెళ్లని చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ వెళ్తున్నాం
- వార్డుబాటలో ఎమ్మెల్సీ భరత్



వార్డు బాటలో నాయకులతో వెళ్తున్న భరత్

కుప్పం: రాబోవు ఎన్నికల్లో కుప్పంలో వైఎస్సార్ సీపీకి ఒక అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ భరత్ అభ్యర్థించారు. పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధితో కుప్పాన్ని పరుగులు తీయిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కుప్పం మున్సిపాలిటీ 19వ వార్డులో ఆయన వార్డు బాట నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన తండ్రి చంద్రమౌళి మరణానంతరం కుప్పంలో నాలుగున్నరేళ్లుగా తన కుటుంబం నిరంతరం ప్రజలందరికీ అందుబాటులో ఉందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో కృషి చేశామని, అలాగే అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూశామన్నారు. కుప్పం నియోజకవర్గంలో 35 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబునాయుడు ఏరోజు కూడా ఇంటింటికీ వెళ్లిన పాపానపోలేదని, ప్రజల బాగోగులను పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించిన తరువాత కుప్పం నియోజకవర్గాన్ని ఏ రీతిలో అభివృద్ధి చేశామో ప్రజలకు తెలుసన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మరో పర్యాయం జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సునీల్, సోమశేఖర్, శరవణ తదితరులు పాల్గొన్నారు,

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రామకుప్పం: మండలంలోని కెంచనబళ్ల పంచాయతీ పచ్చార్లమాకులపల్లెకు చెందిన రమేష్ , అలాగే, కెంపసముద్రంకు చెందిన సువర్ణ లక్ష్మి మృతి చెందారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ ఆ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల చొప్పున అందజేశారు. ఎంపీపీ సుబ్రమణ్యం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చలపతి, సింగిల్‌విండో డైరెక్టర్ నారాయణస్వామి, సచివాలయ కన్వీనర్ రవి, సుగుణప్ప, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెస్కో లైన్‌మన్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న భరత్

శాంతిపురం: కుప్పం రెస్కో పరిధిలోని శాంతిపురం సెక్షన్‌లో లైన్‌మన్‌గా పని చేస్తున్న కర్లగట్టకు చెందిన వెంకటేశు(45) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం కర్లగట్టలో వెంకటేశు మృతదేహాన్ని ఎమ్మెల్సీ భరత్ సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.10 వేలను అందజేశారు.పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపీటీసీలు చలం, ఆర్ముగం, సర్పంచ్ గోవిందు, నాయకులు వెంకటప్ప, వెంకట్రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు



పలమనేరు: జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ప్రజాప్రతినిధులు





గుడుపల్లె: ట్రోఫీలు ప్రదానం చేస్తున్న భరత్

పలమనేరు: నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం క్రికెట్ పోటీలతో ముగిశాయి. గంగవరం జట్టు క్రికెట్ విజేతగా నిలిచింది. అలాగే వాలీబాల్, ఖో–ఖో, బాడ్మింటన్స్‌విన్నర్స్ జట్లకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు షీల్డ్స్, పతకాలు, ట్రోఫీలను ప్రదానం చేశారు. పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, ఏఎంసీ మాజీ చైర్మెన్ ప్రహ్లాద తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ రమణారెడ్డి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఎంఈఓ బాలసుందరం, సెరి కల్చర్ ఏడీ కిశోర్‌నాయక్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, మండల సర్పంచుల సంఘ నాయకులు విశ్వనాథరెడ్డి, గిరిరాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రవి, చలపతి రెడ్డి, కుమా ర్, శ్యామ్, పలు హైస్కూళ్ల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: నియోజకర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. గెలుపొందిన జట్లకు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ ట్రోఫీ, సర్టిఫికెట్లు, పతకాలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. బ్యాడ్మింటన్ మహిళలు (గుడుపల్లె), వాలీబాల్ మహిళల జట్టు(కొడతనపల్లె), పురుషుల విభాగం ఖో–ఖో జట్టు (పెద్దబదినవాడ) జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీలు క్రిష్ణమూర్తి, ఏడీఎస్ శరవణ, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవండి



శాంతిపురంలో చీరను అందజేస్తున్న దుర్గ

శాంతిపురం: సంక్షేమ పథకాలతో అర్హత కలిగిన ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు అండగా నిలవాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ ప్రజలను కోరారు. మంగళవారం ఆమె కెనమాకుల పల్లె పంచాయతీలో పర్యటించారు. మహిళలతో సమావేశమై వారికి చీరలు, గాజులు పసుపు కుంకుమలు అందజేసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమ్మ, సర్పంచ్ ఏవీ జయరాం, ఎంపీటీసీ రాజప్ప, మండల యువత అధ్యక్షుడు జగదీష్, నాయకులు మురళీమోహన్‌రెడ్డి, వెంకటేష్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

పొదలగుంటపల్లెలో 'ఆరోగ్య సురక్ష'



సోమల: ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న నాగభూషణం రెడ్డి, వైద్యాధికారులు



చౌడేపల్లె: చారాలలో కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సోమల: మండలంలోని పొదలగుంటపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక ఎంపీటీసీ, మండల వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో మొత్తం 372 మందికి వైద్యాధికారులు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మీదేవి, సర్పంచులు జయరాం, వెంకటరమణ, వైద్యాధికారులు జయసింహా, సోమేశ్వరరెడ్డి, మాధవి, నరసింహులు, సీహెచ్‌ఓ అమరనాథ, ఎంఎల్‌హెచ్‌పీలు రేణుక, రోజా, ఏఎన్‌ఎంలు గీత, ప్రమీల, మదనిక, శారద, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

138 మందికి వైద్య పరీక్షలు

చౌడేపల్లె: చారాలలో మంగళవారం జగగన్న ఆరోగ్య సురక్ష–2 నిర్వహించారు. శిబిరంలో 138 మందికి వైద్యాధికారి పవన్‌కుమార్ వైద్య పరీక్షలు చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ రామమూర్తి ప్రారంభించి మాట్లాడారు. జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో అవసరమైన రోగులకు కళ్లద్దాలను, అలాగే రోగులకు మందులను పంపిణీ చేశారు. పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, డాక్టర్ పూజ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నివారణ



మాట్లాడుతున్న ఎంవీఐ మధుసూదన్

గంగవరం: ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం తమ బాధ్యతగా గుర్తెరిగి, వాహనాల డ్రైవింగ్‌ను ఏకాగ్రతతో చేయాలని, తద్వారా ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ అన్నారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని మదర్‌థెరిసా కళాశాలలో బస్సు డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనలపై మంగళవారం అవగాహన కల్పించారు. వచ్చే నెల 19వ తేదీ వరకూ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. సమావేశంలో కళాశాల ప్రతినిధులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

జంతు సంక్షేమంపై విద్యార్థులకు పోటీలు



కుప్పం: విద్యార్థులు ప్రశంసా ప్రతాలు ఇస్తున్న అధికారులు



పుంగనూరు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వెటర్నరీ ఏడీ మనోహర్

కుప్పం/పుంగనూరు: జంతు సంక్షేమ పక్షోత్సవాలు సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారులు మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జంతు సంక్షేమం, జంతు సంరక్షణ చట్టాలపై కుప్పంలోని బాలికల ఉన్నత పాఠశాల, పుంగనూరులోని మున్సిపల్ లీనార్డ్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రతిఒక్కరూ జంతువులను సాటి మనుషుల్లా ప్రేమించాలని, హింసించరాదని కోరారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో కుప్పం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రెడ్డి కుమారి, ఎంఈఓ రాజారామ్, పుంగనూరు వెటర్నరీ ఏడీ మనోహర్, హెచ్‌ఎం జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధే మా అజెండా

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్

వి.కోట: ప్రజా సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించడం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ముందుకుపోవడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అజెండా అని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. పట్టణంలోని భారత్‌నగర్, గంగమ్మగుడి వీధి, టిప్పుసుల్తాన్ వీధుల్లో కొత్తగా జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు పనులు చేస్తున్నారు. ఆ పనులను జెడ్పీ చైర్మన్ మంగళవారం పరిశీలించి మాట్లాడారు. ప్రజల దైనందిన కార్యకలాపాలకు రోడ్డు నిర్మాణ పనులతో ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఓ యాదవపతి, జిల్లా సాంఘిక, సంక్షేమ సామాజిక సేవా సలహాదరుడు అమరనాథ్, ఉప సర్పంచ్ అక్మల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే కౌన్సిల్ లక్ష్యం





సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, హాజరైన కౌన్సిలర్లు

- రూ.5కోట్లతో పలు అభివృద్ధి పనులు
- అజెండా అంశాలకు ఆమోదం

పలమనేరు: పలమనేరు పట్టణాభివృద్ధే లక్ష్యంగా తమ పాలకవర్గం ముందుకెళ్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అన్నారు. స్థానిక మున్సి పల్ సమావేశ మందిరంలో మున్సిపల్ సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. అజెండాలోని 21 అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. ఆమె మాట్లాడుతూ పట్టణంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఆర్వో వాటర్‌ప్లాంట్లు మొదలైన వాటిని ఎంపీ నిధులు రూ.52.10లక్షలతో చేస్తున్నట్టు చెప్పారు. పట్టణంలోని తాగునీటి సరఫరా, మరమ్మతులు, నీటి రవాణాలకు సంబంధించి సాధారణ నిధులు రూ.49.20లక్షలు, బోర్లు, ఇతర అభివృద్ధి కోసం రూ.1.13 కోట్లు, ప్రజారోగ్యం, పారిశుధ్యం నిర్వహణకోసం రూ.50 లక్షలు, గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా పట్టణంలో హైఇంపాక్ట్ పనుల కోసం రూ.2.23 కోట్లను ఖర్చు పెడుతున్నామన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య నెలకొన్న వీధుల్లో ఇప్పటికే ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నామన్నారు.

సోషల్ మీడియా ట్రోలింగులు చూడలేకపోతున్నాం

మున్సిపాలిటీలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని..ఆ సమస్యను పరిష్కరించాలంటూ సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్ తమకు చాలా ఇబ్బందిగా మారాయని కౌన్సిలర్లు కోదండరామయ్య, కుమార్ నివేదించారు. కుక్కలను చంపరాదనే నిషేధం ఉన్న విషయం తెలియకుండా గ్రూపుల్లో షేర్ చేయడం సరికాదన్నారు. వివిధ సమస్యలపై కౌన్సిలర్లు హైదర్, నాగరాజు మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు రవి, రహీంఖాన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడికి బదిలీపై వచ్చిన రమణారెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రత్యేకంగా సన్మానించారు. పట్టణ సమస్యల సాధనకు కృషిచేయాలని కోరారు. కౌన్సిల్ సలహాలు–సూచనలతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేస్తానని కమిషనర్ చెప్పారు.

ఏకగ్రీవం..ఎస్టీయూ కార్యవర్గం

పుంగనూరు: ఎస్టీయూ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ అసోసియేషన్ నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు గంటామోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.మోహన్‌ను మరోసారి ఎన్నుకున్నారు. మండలానికి చెందిన ఉపాధ్యాయుడు కె.నరేంద్రను రాష్ట్ర కౌన్సిలర్‌గా, వెంకటరెడ్డిని పుంగనూరు డివిజన్ కన్వీనర్‌గా, బి.శ్రీనివాసులును జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఖాదర్ బాషాను జిల్లా మైనారిటీ కమిటీ సభ్యుడిగా, రేవతిని జిల్లా కమిటీ సభ్యురాలుగా ఎన్నుకున్నట్టు చెప్పారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు హరికిషోర్‌రెడ్డి, బుడ్డన్న, మంజునాథ్, శ్రీధర్, సుధాకర్, వెంకటప్ప, వెంకటేశం, దీపారాణి, పద్మజ, పార్వతమ్మ, మాధవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

హేరామ్

- పలుచోట్ల గాంధీజీకి ఘన నివాళి



చౌడేపల్లె: బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వాసవి, వనిత క్లబ్ ప్రతినిధులు

చౌడేపల్లె: స్థానిక గాంధీ వీధిలోని బాపూజీ విగ్రహానికి వాసవీ వనిత క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇస్సా నాగలక్ష్మి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్య్ర సముపార్జనలో గాంధీజీ అహింసాయుత పోరాటం ప్రపంచ దేశాలకు స్ఫూర్తినిచ్చిందని స్మరించారు. ఆర్య వైశ్య సంఘ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు రామకుమార్, ఉషారాణి, కార్యదర్శులు శ్రీనాథ్, లోకేష్, లలితకుమారి పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: స్థానిక పాత సీహెచ్‌సీ భవనం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఆరోగ్య సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీహెచ్‌ఓ రషీద్, ఏఎస్‌ఎం హేమలత, ఆశా కార్యకర్తలు అరుణ, రెడ్డికుమారి, శకుంతల పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండలంలోని బోడిపాటివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్‌టీపీ జిల్లా కన్వీనర్ రఘునాథ మాట్లాడారు. జిల్లా కో–కన్వీనర్ మల్లేపల్లె వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను ఆచరిద్దాం

పలమనేరు: మహాత్మాగాంధీ ఆదర్శాలను ఆచరించడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని పలమనేరు పట్టణ ఆర్య వైశ్య సంఘ నేత, బాలాజీ సూపర్‌బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ అన్నారు. స్థానిక బజారువీధిలో ఆర్య వైశ్య సంఘం, వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ 75వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ అనుసరించిన సత్యం, అహింస– ఆయుధాలుగా ప్రపంచదేశాలు సైతం ఆయన మార్గాన్ని అనుసరించాయన్నారు. ఆర్య వైశ్య సంఘ నేతలు సత్యప్రకాష్, శేగు నరసింహులుశెట్టి, సీతారామయ్య, వాసవి క్లబ్ వనిత నిర్వాహకులు పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పం: పట్టణంలోని గాంధీ విగ్రహానికి మంగళవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ సేవలను కీర్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునుస్వామి కౌన్సిలర్లు అరవింద్, సయ్యద్ ఆలీ, గణపతి తదితరులు పాల్గొన్నారు.



కుప్పం: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్



పలమనేరు: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతే ధ్యేయం

సోమల: ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ఆ వర్గాలకు ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈశ్వరయ్య కోరారు. మంగళవారం తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మండల ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాటూరి మురళి, మందా రామనాథం అధికారుల దృష్టికి వివిధ సమస్యలను నివేదించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రభాకర, ఇన్‌చార్జి ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఏపీఎం శివయ్య, ఏపీఓ దినకర్ బాబు, కమిటీ సభ్యులు శివమణి, మొగిలీశ్వర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి

ట్యాబ్‌లను సక్రమంగా వాడాలి

పలమనేరు: ప్రభుత్వం పంపిణీ చేసిన బైజూస్ కంటెంట్ ఆధారిత ట్యాబ్‌లను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ ఏఎల్‌ఎస్ కో–ఆర్డినేటర్ అజయ్‌కుమార్ రెడ్డి కోరారు. పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. సబ్జెక్టులలో పట్టు సాధించేందుకు ట్యాబులు చక్కగా ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులు సైతం ఐఎఫ్‌పీల ద్వారా విద్యాబోధన చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లీలారాణి, టీచర్లుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్‌కుమార్ రెడ్డి